
కథ

# ఆత్మదండన

కొత్తపల్లి ఉదయబాబు



"నాన్నగారూ! నాకు వంద రూపాయలు కావాలి." ఉయ్యాల బల్లమీద పేపరు చదువుతున్న శంకరంగారిని అడిగాడు రమణ.

శంకరంగారు అతనికేసి ఏ భావమూ లేకుండా చూసి ముఖం మళ్లీ పేపరులోకి తిప్పాడు.

"మిమ్మల్నేనండీ...నాకు వంద కావాలి. ఇమ్మంటే మాట్లాడరేం...మీ కోడలే అడగమంది." అన్నాడు రమణ విసురుగా.

"అమ్మా, సరస్వతీ!" అని పిలిచా రాయన.

"ఏంటి, మామయ్యా!" అంటూ కొంగుకు చెయ్యి తుడుచుకుంటూ వచ్చింది సరస్వతి.

ఆమెవెనకే భవానీగారు కూడా వచ్చారు.

"నువ్వు వాడితో నన్ను వంద రూపాయలు అడగ మన్నావట ...నిజమేనా?" అడిగారు శంకరంగారు.

"ఆయన...ఆయన సినిమా చూస్తానంటేనూ..."

"అంటే, తన వినోదంకోసం నా కష్టార్జితం పాడుచేస్తాడా వీడు. నేను...నేను ఇవ్వను. అయామ్ సారీ!" అన్నా రాయన కుర్చీలో కూర్చుంటూ.

"నేనేం ఊరికే అడగలేదు. నేను సంపాదనలో పడిం తర్వాత అణాపైసలతోసహా ఇస్తాను. మీ కోడల్ని సినిమాకు తీసుకెళ్దామని నేనే అడుగుతున్నాను. ఇవ్వరా?" అన్నాడు మరింత విసురుగా.

"అదేమిట్రా, రమణా! నాన్నగారితో మాట్లాడే విధానం అలాగేనా?" భవాని ముందుకువచ్చి మందలిస్తున్నట్టుగా అంది కొడుకుతో.

"నువ్వు ఆగు, భవానీ! బాబూ రమణా! నువు డిగ్రీ పాసై రెండేళ్లు అయింది. ఈ రెండేళ్లలో నువు చేసిన ప్రయోజకత్వమైన పని నీ పెళ్లి. అదితప్ప మరో పని చేశావా నువ్వు? ఎందుకురా మమ్మల్ని ఇలా క్షోభ పెడతావు? ఎప్పుడు వస్తావో తెలియదు. ఎందుకు బయట కెళ్తావో తెలియదు. నీకోసం కళ్లు కాయలు కాచేలా వేచి చూసి, నీతో కలిసి భోంచేద్దామన్న కల తీరక నిద్రపోతుం దా అమ్మాయి. రాత్రి ఏ రెండింటికో ఇంటికివచ్చి, 'మనకోసం ఎదురుచూసే ప్రాణి ఒక టుంది' అని ఆలోచించకుండా పశువులా మంచాని కడ్డంగా పడుకుని నిద్రపోయే నిన్ను ఏంచేస్తే బాగుపడతావురా? చూడరా...పట్టుమని

పదిహేను నెలలు కాలేదు ఆ అమ్మాయి మన ఇంట కాలుపెట్టి. ఎంత వీక్‌గా ఉందో చూడు. మూడుసార్లు గర్భస్రావం అయిందంటే ఆ అమ్మాయి పరిస్థితి ఏమిటో ఆలోచించు. వాళ్ల నాన్న వచ్చి అడిగితే ఏమని సమాధానం చెప్పను? ఇప్పటికైనా నీ ప్రవర్తన మార్చుకో. ఏ తండ్రి తన బిడ్డకు చెప్పినా అతని మంచికే చెబుతాడుగాని, వాడు చెడిపోతాడని కాదు; చెడిపోవాలని కోరుకోడు. కష్టపడి ఒక పైస సంపాదించి చూడు. దానితాలుకు ఆనందం ఎంత సంతృప్తి నిస్తుందో అనుభవించి చూడు. నిన్ను నమ్ముకుని వచ్చిన ఆ అమ్మాయిని అన్యాయం చెయ్యకు."

"వంద రూపాయలు ఇమ్మంటే వంద నీతులు గడ్డి పెట్టడం తెలుసు మీకు. నేను మిమ్మల్ని 'నన్ను కనండో' అని ఏడవలేదు. ఒక్క కొడుకుని పెంచి పోషించలేని వారు పిల్లలు లేని అనాథల్లాగే ఉండలేకపోయారా! అంతగా పిల్లలంటే ఇష్టమైతే ఓ అనాథని తెచ్చి పెంచుకోలేకపోయారా?!"

కొడుకు మాటలకు ఆయన నిర్ఘాంతపోయారు. "అదే మేం చేసిన తప్పు బాబూ! నిజంగా అలా చేసి ఉంటే ఈనాడు మా కీ మానసికక్షోభ ఉండేదే కాదు. అయినా, మేం చేసి తప్పుడు పని నువ్వెందుకు చేస్తున్నట్టు?"

"నేను...నేనేం చేశాను?" అర్థం కానివాడిలా అడిగాడు రమణ.

"ఏం చేశావో గుర్తు తెచ్చుకో. నీ భార్యకి మూడుసార్లు గర్భస్రావం అయిందంటే కారణం ఎవరు...పక్కింటివాడా?!"

"నాన్నా!" గర్జించినట్టుగా అరిచాడు రమణ.

"ఎందుకురా గొంతు చించుకు అరుస్తావ్? నేను అరవలే ననుకున్నావా? రేపు ఆ కడుపునించి నీ కో కొడుకో, కూతురో పుడితే వాళ్లు ఆ ప్రశ్న అడిగిననాడు నీకు తెలిసొస్తుంది. మూర్ఖుడా! ఎందుకు కన్నారని ప్రశ్నిస్తున్నావా? నీ తల్లి గొడ్రాలు కాదు అని సమాజానికి చెప్పడం కోసం, నేను స్వచ్ఛమైన మగవాడిని అని నీలాంటి మూర్ఖులకి తెలియడం కోసం, మాదీ అనురాగ దాంపత్యమే అని అందరూ...అటు కన్నవాళ్లు, ఇటు ఉన్నవాళ్లు తెలుసుకుంటారని నిన్ను కన్నాంకాని, నువ్వు సంపాదించి ఇచ్చే లక్షలమీద మాకు ఆశ లేదు. నువు నీ పెళ్లికంటూ తీసుకున్న కట్నం బ్యాంకులో నిక్షేపంగా డిపాజిట్ చేశాం నీ పేరున. ఉంచుకుంటావో, తగలేసుకుంటావో నీ ఇష్టం.

ఒక్కగా నొక్క బిడ్డవని రెండో బిడ్డ పుడితే ఆ ప్రేమ వాడికీ పంచాల్సివస్తుందని మీ అమ్మ రెండో బిడ్డ కావాలో అన్నా నచ్చచెప్పుకుని ఉన్నంతలో నిన్ను అపురూపంగానే పెంచాను. పిల్లల అభిరుచి తెలుసుకుని ప్రవర్తించాలి, వారి అభీష్టం ప్రకారం నడుచుకోవాలి. వారి పసిమనసు గాయపడకుండా నచ్చచెప్పాలని పేపర్లు, పత్రికలు ఘోషిస్తుంటే ఎంతో ఓర్పు, సహనం వహించి కొడుకులా చూడకుండా ఒక స్నేహితుడిలా మసిలాను. అప్పుడిలా సలహా ఇచ్చాను. తండ్రిగా మందలించాను. ఏ విషయంలో నువు తొందరపాటు నిర్ణయం తీసుకున్నా, అర్థం అయ్యేలా చెప్పి సర్దుబాటు చేసుకుంటూ వచ్చాను. వస్తూనే ఉన్నాను.

చదువుతప్ప వేరే ఆస్తి ఏదీ మనకు లేదు. కష్టపడి చదువుకోమని విడమర్చి చెప్పాను. కష్టసుఖాలు అన్న సమాసం నువ్వు చదువుతుంటే...జీవితంలో ముందుగా కష్టపడితేనే, భావిజీవితం సుఖంగా ఉంటుంది అని వివరించాను. సుఖదుఃఖాలు అని చదివినప్పుడు జీవితంలో ముందుగా సుఖపడితే, తరువాతి కాలమంతా దుఃఖపడవలసి వస్తుందని చిలక్కి చెప్పినట్టు చెప్పాను.

నీ కిష్టమైన దానిమీద ఎలా మనసు లగ్నం చేస్తున్నావో, ఇష్టం లేకపోయినా చదువుమీద ఆసక్తి పెంచుకో మన్నాను. తెలియనివి నన్ను అడిగి చెప్పించుకో మన్నాను. తెలియనివి తెలుసుకోవడం కోసం ట్యూషన్లు ఏర్పాటు చేశాను. కాని...కాని, నువు చేసింది ఏమిటి?

దీపావళికి నువు సంతోషంగా, ఆనందంగా కాల్చుకుంటావని టపాకాయలు తెస్తే ఏం చేసేవాడివో నీకు గుర్తుందా? వాటిని పట్టుకెళ్లి కాలేజీలో డెస్కుల్లో పెట్టి మరీ పేల్చేవాడివి.

ఎవడో పరీక్షహాల్లో కాపీ కొడుతుంటే...వాడు బీదవాడని, వాడు కాపీకొట్టి రాయకపోతే పాసు కాడని, వాడు పాసై ఉద్యోగం చేయకపోతే వాళ్ల ఇల్లు గడిచే దిక్కులేదని ఆ ఇన్విజిలేటర్‌కి చెప్పావట. కాని, ఆయన తన డ్యూటీ చేస్తూ వాడిని పట్టుకుంటే, బయటికి రా నీ పని చెప్తానని ఎవరో పనికిరాని గొట్టంగాడి కోసం నువు రాసిన ఎగ్జామ్ పేపర్స్ అడ్డంగా చింపేసి ఇన్విజిలేటర్ మొహాన కొట్టి బయట కొచ్చేశావే...ఆ వెధవ తర్వాత పాసై, పెళ్లి చేసుకుని రిజర్వేషన్ కాటగిరీలో ఉద్యోగం సంపాదించుకుని పెళ్లాంబిడ్డలతో సుఖంగా కులుకుతున్నాడే. కనీసం తన పెళ్లికైనా నిన్ను పిలిచాడా?


గురువును అవమానించిన నీకు ఆ పరీక్ష ఈనాటికీ పూర్తి కాలేదన్న విషయం నీకు తెలుసు; నాకు తెలుసు. ఇవన్నీ చెయ్యమని తండ్రిగా నేను నీకు చెప్పానా? అయినా, నీకు ఇంకా కుర్రతనం పోలేదని సరిపెట్టుకున్నాను.

ఆనాడే నాకు నువు తెచ్చిన మచ్చకి నిన్ను అడ్డంగా నరికి ఉంటే ఈవేళ న న్నెందుకు కన్నావు అన్న ప్రశ్న నీచేత వేయించుకునేవాడిని కాదు. నేను నిన్ను కన్నతండ్రిని. కసాయివాడిని కాదు. కాని, నీవు కసాయివాడివి. నువ్వు నన్ను కనలేదు. నువ్వింకా ఎవరినీ కనలేదు. అది మర్చిపోకు. నీకు ఉండాలని ఉంటే ఈ ఇంట్లో ఉండు. లేకుంటే నీ భార్యను తీసుకుని వెళ్లవచ్చు.

## మహిళలకూ సెక్స్ డ్రగ్?!

పురుషుల్లో కామవాంఛను ఉత్తేజితం చేసేందుకు వయాగ్రా వచ్చిందని అందరికీ తెలుసు. ఇప్పుడు ఇంతుల కోసం కూడా సెక్స్ డ్రగ్ బజార్లోకి రాబోతూంది. ఎన్.హెచ్.ఎస్. ట్రస్ట్‌కు చెందిన పరిశోధకుడు ఇయాన్ రాషల్, అపోమార్ఫిన్ మందు నుంచి ఈ సెక్స్ డ్రగ్‌ను తయారుచేశాడు. దీన్ని ప్రయోగిస్తే మహిళల్లోనూ కామోద్దీపనం జరుగుతుందట. మెదడులో ఒక రసాయనికచర్య జరిగి, దాని వల్ల కామప్రకోపం కలుగుతుంది. మరింకేం, పురుషులు వయాగ్రా తీసుకుంటే, పడతులు కూడా అపోమార్ఫిన్ తీసుకుంటారు!

ఎన్.




కనీసం పెళ్లిచేస్తే అయినా మారతావని ఎంతో ఆశతో మీ అమ్మ నన్ను పోరితే స్నేహితుడి కూతుర్ని కట్నం లేకుండా కోడల్ని చేసుకుందామని ఆశపడ్డ మమ్మల్ని పదిమందిలోనూ డబ్బు మనుషుల్ని చేసి కట్నం పుచ్చుకున్నావు. ఆ అమ్మాయి పేరుకు తగ్గ సహనశీలి కనుక సరిపోయింది. లేకపోతే నీలాటి వాడికి భార్య అయినందుకు పౌరుషం, అభిమానం ఉన్నదైతే ఉరేసుకునేది. అందుకే ఇక నిన్ను భరించేశక్తి నాకు లేదు. ఆ అమ్మాయి ఇక్కడ ఉంటే నాకు అభ్యంతరం లేదు. నువ్వు, నీ నీడకూడా నేను క్షణం భరించలేను. ప్లీజ్ గెటౌట్. అప్పుడుకాని, నీకు నీ బాధ్యత తెలిసిరాదు." అంతసేపు ఏకధాటిగా మాట్లాడిన ఆయన కోపం, బాధ నరనరాన క్రుంగదీస్తుండగా కుర్చీలో వెనక్కి వాలాడు.

దించుతూ అన్నాడు అంతే గట్టిగా. "కన్నతల్లివై పోయావు...లేకపోతేనా?! చూడండి...నేను బయటకు వెళ్తున్నాను. నేను తిరిగివచ్చేసరికి నన్ను కన్నపాపానికి నాకెంత ఆస్తి ఇవ్వదలుచుకున్నారో ఇచ్చేయండి. నేను

## రేటు తగ్గించుకుంది!

**బాలీవుడ్** దర్శకురాలు కల్పనాలాజ్మీ చిత్రానికి స్క్రిప్టు వినిపించి నప్పుడు, నటి ఐశ్వర్యారాయ్ చేస్తానంది కానీ, ఆమె సెక్రెటరీ పారితోషికం తగ్గించుకునేది లేదని అన్నందువల్ల ఆ అవకాశం పోయింది. ముందు కథ విని, ఒప్పుకుని ఇలా చేయటం బాగాలేదని బహిరంగంగానే గొణిగినా, చివరికి లాజ్మీ, ఆ పాత్రకు రవీనాటండన్‌ను తీసుకున్నది. ఇప్పుడు ఐశ్వర్యారాయ్, ఋతుపర్ణోఘోష్ చిత్రం 'ఛోకర్ బాలీ'కి తన ప్రస్తుతపారితోషికానికి సగం చాలందని వార్త వినవడుతున్నది. మరి ఇక్కడేమిటి ప్రత్యేకత? ఇద్దరూ బెంగాలీలనా ఏమిటి? ఏమో...?!

ఎన్.



"అంటే నేనంటే మీకు విషం. నా భార్య మీకు పనికివస్తుంది. అంటే దాన్ని 'ఉంచు'కుందా మనుకుంటున్నారా?" పదునుగా అన్న అతని మాటలు ఒక్కొక్కటి శంకరంగారిని బాణంలా గుచ్చుకున్నాయి.

ఆ మాట వింటూనే సరస్వతి నోట్లో చీరకొంగు కుక్కుకుని గుడ్లనీరు కక్కుకుంటూ వెళ్లిపోయింది లోపలికి.

అంతవరకూ మౌనంగా రోదిస్తున్న భవానిగారికి ఉక్రోషం ముంచుకొచ్చేసింది. "ఒరేయ్ పశువా! మీ నాన్నగార్ని అంతమాట అంటావా?" అంటూ ఆవేశంగా పిచ్చిబలం తెచ్చుకుని కొడుకు కాలరు పట్టుకుని ఆ లెంప, ఈ లెంప వాయించేసింది కోపంతో ఊగిపోతూ.

"అమ్మా!" కళ్లల్లో నిప్పులు చెరుగుతుండగా తల్లిని కొట్టడానికి చెయ్యెత్తిన రమణ అంతలోనే నిగ్రహించుకుని నిస్సహాయంగా చెయి కిందకు

వెళ్లిపోతాను. లేదా, మీరు...మీరైనా వెళ్లిపొండి. ఇంత జరిగాక ఇక నేను మీ బిడ్డను కాను; మీరు నా తల్లిదండ్రులు కారు." వికటాట్టహాసం చేస్తూ వికృతంగా నవ్వుతున్న రమణను చూస్తూ...

"ఒరేయ్! నీకుగాని పిచ్చిపట్టిందా...ఎందుకురా మమ్మల్ని ఇలా కాల్చుకు తింటున్నావు? చంపెయ్యారా...ఒక్కసారి చంపేయ్. ఎంత తప్పుపని చేశానురా నిన్ను కని; ఎంత పాపం చేశాను?" హృదయ విదారకంగా ఏడుస్తూ, తల బాదుకుంటూ నేలమీద కూలబడిన తల్లిని చూసికూడా రమణలో మార్పు లేదు.

"హు...నటన...నాకు పిచ్చి పట్టిందట!" అంటూ కాలిముందు ఉన్న టీపాయిని ఒక్క తాపు తన్ని విసవిసా బయటకు వెళ్లిపోయా డతను.

ఒక్కసారిగా ఎగిరిన టీపాయ్ గోడ దగ్గరున్న అక్వేరియమ్‌కు తగలడంతో అందులోంచి బయటపడి గిలగిలా కొట్టుకుంటున్న రంగుల చేపలకు ప్రతిరూపాల్లా ఉన్నారు ఆ ఇంట్లో మిగిలిన వ్యక్తులు.

***

పై సంఘటన నాటికి శంకరంగారు బ్యాంకు అసిస్టెంట్ మానేజరుగా పనిచేస్తున్నారు. ఇంకా రెండేళ్ల సర్వీసు ఉంది. ఒక్కగానొక్క కొడుకు వెంకటరమణ.

శంకరంగారు టీచర్ ట్రైనింగు పాసైన వెంటనే కాన్వెంట్లో పనిచేస్తున్న రోజుల్లో భవానిని ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. ఆమె పాదం పెట్టిన మహత్యమో, ఆయన అదృష్టమో అంతకు ఆరునెలల కిందట రాసిన బ్యాంకు పరీక్షలలో సెలెక్టు అయి అపాయిమెంటు ఆర్డరు వివాహం అయిన మరునాడే వచ్చింది. వారి ప్రేమానురాగ దాంపత్యదీపంగా వెంకటరమణ పుట్టాడు.

ముక్కుకు సూటిగా పోయే తత్వం, ఖచ్చితత్వం బ్యాంకు ఉద్యోగంవల్ల అలవాటైతే; టీచర్‌గా పూర్వానుభవంలో మనస్తత్వశాస్త్రం, వేదాంతశాస్త్రం అవగాహనతో పఠించడంవల్ల కాబోలు ఆయన ఎంత చెప్పినా, ఏం చెప్పినా అందరికీ వినాలనిపిస్తుంది. పెద్దవయసు వారుకూడా తమ సమస్యలను ఆయనముందు పెట్టి సలహా తీసుకుని పాటించి మంచి ఫలితం పొందారు.

ఆ రోజుల్లో అంటే బ్యాంకు ఉద్యోగం చేస్తున్న మొదటి రోజుల్లో కాన్వెంటు విద్యార్థులు ఎందరో ఆయనవద్దకు ట్యూషన్లకు వచ్చేవారు.

"నేను చెప్పింది చెప్పినట్టు చదవండి....నూటికి తొంభై మార్కులు వస్తాయి. మీ రిలా ట్యూషన్లకు వచ్చి మీ తల్లిదండ్రులచేత అదనంగా డబ్బు ఖర్చు పెట్టించడం నాకు చాలా బాధగా ఉంది" అంటూండేవా రాయన.

"తొంభై మార్కులు ఎలాగూ వస్తాయన్న నమ్మకం ఉంది, సార్! నూటికి నూరు తెచ్చుకుని మాతో పాటు మీకూ పేరూ తేవాలని మీ దగ్గర చేరామేకాని, మా తల్లిదండ్రులను బాధపెట్టాలని కాదు, సార్!" అనేవారు విద్యార్థులు.

అటువంటివాళ్లలో జబ్బార్ ఒకడు. అతను ముస్లిం. శంకరం కాన్వెంట్లో చేరిననాటికి జబ్బార్ ఆరవ తరగతి. అప్పుడే శంకరంగారి వివాహం జరిగింది. జబ్బార్ ఏడవ తరగతిలో ఉండగా రమణ పుట్టాడు. భవానీగార్కి చేదోడువాదోడులా ఉండేవాడు. రమణని ఎత్తుకుని మోసినవాడు

మారిపోయాడు. అతనికి అబ్బాయి పుట్టాడు. సారు వచ్చేశాక అమ్మాయిగారు ఎదురు తిరిగారట. 'నీది మగపుట్టుకే అయితే, ఒక తల్లిదండ్రికి పుట్టినవాడివైతే మమ్మల్ని నీ కష్టార్జితంతో పోషించు. లేదా ముగ్గురం పురుగుల మందు తాగి చద్దాం రా. అంతేగాని, తల్లిదండ్రుల ఉసురు పోసుకుని నువ్వేం బాగు పడతావ్. నీ ఇంట్లో ఉండగా నా తండ్రి నాకు గుర్తుకురానంతగా చేసిన వాడు మీ నాన్న. అలాంటి ఆయనతో నీ పెళ్లానికి రంకు కడతావా? మమ్మల్ని చంపి, నువ్వూ చావు. లేదా ఈనాటికైనా మనిషిలా బతుకు' అంటూ చాకుతో పొడుచుకుందట. అంతే...బాబులో మార్పు వచ్చిందట. నిజ మమ్మా! రమణ నిజంగా మారాడు. మీ రనుమతిస్తే లోపలకు తీసుకువస్తాను....బయటే ఉన్నాడు" అన్నాడు జబ్బార్ కన్నీళ్లతో.

"ఆయన కళ్లు తెరిచి చూస్తే ఏమంటారోనయ్యా?! నీ ఇష్టం. ఏంచేసినా ఆలోచించి చెయ్యి. వాడిమీద ఈ కన్నతల్లి ప్రేమ ఏనాడో చంపేసుకుంది" అంది భవాని మౌనంగా రోదిస్తూ.

"పర్వాలేదమ్మా! సార్‌తో అన్నీ నేను వివరంగా చెబుతాను. ఏం జరగకుండా నేను చూస్తాను. ప్లీజ్...వాడిని చూస్తే సారే క్షమిస్తారమ్మా, ప్లీజమ్మా!" చేతులు జోడించాడు జబ్బార్.

ఆమె మాట్లాడలేక మౌనంగా తలాడించింది.

జబ్బార్ వెళ్లి బయట నిలబడున్న రమణను లోపలకు తీసుకొచ్చాడు. రమణ తల్లిపాదాలకు చుట్టుకుపోయాడు. చంటిపిల్లాడికన్నా హీనంగా వెక్కివెక్కి ఏడవసాగాడు. ఆమె అతని తల నిమురుతూ ఉండిపోయింది గుండె బరువెక్కుతూండగా.

జబ్బార్‌ని రమణని శంకరంగారి కాళ్లదగ్గర నిలబెట్టాడు. శంకరంగారికి దగ్గరగా వచ్చి ఆయన చెవిలో, "సార్...సార్!" అని పదిసార్లకు పైగా పిలిచాడు.

శంకరంగారిలో కదలిక వచ్చింది. నెమ్మదిగా కళ్లు తెరిచాడు. ఎదురుగా ఉన్న రమణను చూస్తూనే భయాందోళనలతో అంతటి జ్వరంలోనూ ఆయనకి విపరీతంగా చెమటలు పట్టసాగాయి. ఆయన అతికష్టంమీద దిండుకిందకు చేయి పోనిచ్చి నెమ్మదిగా ఏదో లాగబోయే ప్రయత్నంలో సగం బయటకు వచ్చిన కవరు ఆగిపోయింది...నిశ్చలంగా కొడుకునే చూస్తూండిపోయిన ఆయన చూపులా.

జబ్బార్ కవరు తీసుకుని అందులోని కాగితాల్ని విప్పాడు.

"బాబూ రమణా! ఎంత మాటన్నావురా నీ తండ్రిని. కూతుర్ని కామించే తండ్రులు, కోడళ్లను పాడుచేసిన మామగార్లు ఈలోకంలో ఉన్నారేమో నాకు తెలీదురా. నే నెవరో, నా తత్వం ఏమిటో తెలియనివాడు అపవాదు వేశాడంటే అర్థం ఉంది. కాని...కాని, ఆ అమాయకపు తల్లిని...మరో అమ్మకన్న బిడ్డని నాతో సంబంధం అంటగట్టి ఎంతమా టన్నావురా?! ఎక్కడ జరిగింది నా పెంపకంలో లోపం? ఏది ఏమైనా నీచే ఆ మాట అనిపించుకున్నానూ అంటే అలా అనే అవకాశం నీకు నేనే ఇచ్చానన్నమాట. ఆ మాటే కాదురా...నువు మరో మాట అనే అవకాశం కూడా నీకు ఇచ్చాను...'ఈ ముసలాడు చచ్చాక కొరివి పెట్టాల్సింది నేనే...ఏమిటో అనుకుంటున్నాడు; అప్పుడు తెలుస్తుంది ఈ కొడుకు విలువ' అని నువ్వు నీ భార్యతో అంటుంటే విన్నాను. కాని, నీ కా అవకాశం ఇవ్వనురా.

ఈ ప్రపంచంలో అందరూ ఆడపిల్లలే ఉన్న తలిదండ్రులు ఏం చేస్తున్నారు? అసలు పిల్లలే లేనివాళ్లకు తల కొరివి ఎవరు పెడుతున్నారు? ఏ అనాథ ఆశ్రమానికైనా పదివేలు చందా ఇస్తే పదిమందిని తీసుకువచ్చి దాతగా నన్ను కీర్తిస్తూ ఊరేగించి మరీ తల కొరివి పెడతారు. అంతెందుకు? నిన్ను సొంత తమ్ముడిలా భావించి నా పెద్దకొడుకులా నా ఇంట మసిలాడే...ఆ జబ్బార్‌కి చెపితే చాలు; నన్ను సకల లాంఛనాలతో తగలేస్తాడు.

నిజమే, బాబూ, నిన్ను అడగకుండా నిన్ను కనడం నేను చేసిన ఘోరాతిఘోరమైన తప్పు. అందుకే నాకు నేను ఆత్మదండన విధించుకుంటున్నాను. ఈనాటినుంచి నేను నీకు నా ముఖం చూపించను. నీతో పన్నెత్తి 'నాన్నగారూ' అని పిలిపించుకోను. నాకు ఆజన్మాంతం ఆ శక్తిని ఇవ్వాలని, ఇవ్వమని భగవంతుని కోరికోరి ప్రార్థిస్తున్నాను. అందుకే రిటైర్ అయినవెంటనే పాతిక వేలు ఏ అనాథాశ్రమానికైనా విరాళం ఇస్తాను. ఇక నిన్ను ఏనాడూ బాధించను.

ఒకవేళ నీలో మార్పు వచ్చి నన్ను క్షమించమని నా దగ్గరకు వస్తావేమో...అటువంటి దుఃస్థితి నీకు రాకూడదనే కోరుకుంటున్నాను. ఒకవేళ వచ్చినా, బతికుండగా నన్నుగాని, చచ్చాక నా శవాన్ని కాని నువు తాకడానికి వీలులేదు. ఎవరూ దహనం చేయకపోయినా, నా శవాన్ని కుక్కలు తిన్నా ఫర్వాలేదు. నా ఆత్మసంస్కారం నేనే చేసుకున్నాను. అర్థం కాలేదా? నా మాసికం, తద్దినం, సంవత్సరీకం....నేనే బతికుండగానే పెట్టించేసు కున్నాను. ఇది అక్షరాలా నిజం. వింటే బాధ పడుతుందని మీ అమ్మకుకూడా చెప్పలేదు ఈ విషయాన్ని.

సెలవు,
శంకరంమాస్టారు(రిటైర్డ్ ఎబిఎం)"

జబ్బార్ వెనుకనే నిలబడి అక్షరం అక్షరం చదివిన రమణ అరుపుతో ఆ గదంతా ప్రతిధ్వనించింది. "నాన్నా...నన్ను క్షమించండి ...నన్ను క్షమించండి" అంటూ పిచ్చిగా అరుస్తున్నాడు.

దూరంగా మైకులోంచి 'అమ్మా అని అరచిన ఆలపించవేమమ్మా! ఆవేదన తీరు రోజు ఈ జన్మకు లేదా!' అని వినిపిస్తున్న పాట అతనిని నిలువెల్లా ప్రక్షాళన చేస్తున్న గంగతరంగాల్లా తేలుతూ విన్పిస్తోంది. ■

## ఎదుగుదలకు ఆటంకం

పిల్లలకు నడక వచ్చీ రాకముందే బేబీ వాకర్స్‌తో నడిపించటం నేటి జనానికి అలవా టైపోయింది. నెలలు గడుస్తున్న కొద్దీ పిల్లల శరీరాల్లో కలుగుతున్న మార్పులను బట్టి వారే పక్కకు పొర్లటం, పాకటం, కూర్చునేందుకు ప్రయత్నించటం, క్రమంగా నడవటం చేస్తుంటారు. ఇవన్నీ వారిలో సహజంగా కలిగే మార్పులు. బేబీ వాకర్లను అలవాటు చేయటం వల్ల సహజంగా వారికి వచ్చే నడకకు ఆటంకాలు కలుగుతున్నాయంటున్నారు పరిశీలకులు. పిల్లలు తమంతట తామే మంచాల కోళ్లు పట్టుకుని నలబడటం, మంచాలు, గోడల వెంటా నడవటం, మెల్లమెల్లగా ఏ ఆధారమూ లేకుండా నడవగలుగుతారు.

ఎస్.